GOVERNMENT DEGREE COLLEGE ARTS & COMMERCE, ADILABAD

JIGNASA : STUDENT STUDY PROJECT 2021-22

DEPARTMENT OF TELUGU ( తెలుగు విభాగం )

# TOPIC : డాక్టర్ సి నారాయణ రెడ్డి జీవితం మరియు రచనలు.

కవి : ఆచార్య డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి

జననం : 29 జులై 1931

ప్రాంతం : కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా హనుమాజీపేట గ్రామం

తల్లిదండ్రులు : బుచ్చమ్మ మల్లారెడ్డి

ప్రసిద్ధి : ఆధునిక గేయకవి భాషావేత్త

బిరుదు : పద్మ విభూషణ్ (1992)

అవార్డు : జ్ఞానపీఠ అవార్డు (1988)

చదువు : ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ.పూర్తి చేసి అక్కడే అధ్యాపకుడిగా పని చేశారు

స్ఫూర్తి : బాల్యంలో హరికథలు జానపదాలు,జంగం కథలు స్ఫూర్తితో ఉన్నతస్థాయి సాహితీవేత్తగా ప్రఖ్యాతిగాంచారు.


ప్రసిద్ధి : ఆధునిక గేయ కవి బహుభాషా వేత్తగా సినీ కవిగా ప్రసిద్ధి చెందారు

- విద్యార్థిగా ఉంటూనే శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం లో అనేక గ్రంథాలు చదివినాడు
- సి నారాయణ రెడ్డిది బాల్య వివాహం. భార్య పేరు సుశీల. నలుగురు కుమార్తెలు కలరు. గంగా, యమునా, సరస్వతి, కృష్ణవేణి.

- భార్య మరణించాక భార్య పేరు మీద ఉత్సాహిత బహుమతులను అవార్డులను సాహితి కారులకు ప్రతి ఏటా అందించారు.
- ఈయన 2017 జూన్ 12 న తుదిశ్వాస విడిచినారు.

## **<u>రచనలు :</u>**

❖ గేయ నాటికలు : నవ్వని పువ్వు , అజంతా సుందరి




- ❖ గేయ కావ్యాలు : నాగార్జున సాగరం, కర్పూర వసంతరాయలు, జాతిరత్నం, విశ్వనాథ నాయకుడు, ఋతుచక్రం
- ❖ ఖండకావ్యాలు : జలపాతం, దివ్వెల మువ్వలు
- ❖ గేయ రూపకాలు : రామప్ప,తరతరాల, తెలుగు వెలుగు
- ❖ కవితా సంపుటాలు : అక్షరాల గవాక్షాలు , మధ్యతరగతి మందహాసం, మంటలు మానవుడు, ఉదయం, నా హృదయం, ఇంటిపేరు చైతన్యం, రెక్కలు నడక నా తల్లి, కాలం అంచు మీద, కవిత నా చిరునామా, కలం సాక్షిగా, మొదలగునవి
- ❖ సమగ్ర వచన కావ్యం : విశ్వంభర
- ❖ దీర్ఘ కావ్యాలు : భూమిక, మట్టి మనిషి,ఆకాశం
- ❖ విశిష్ట కావ్యం : ప్రపంచ పదులు
- ❖ ముక్త కావ్యం : సమ దర్శనం
- ❖ వ్యాస సంపుటాలు : తెలుగు పద్యాలు, వ్యాస వాహిని, సమ వీక్షణం, మా ఊరు మాట్లాడింది
- ❖ సృజన రచనలు : మీరాభాయి,శిఖరాలు లోయలలో
- ❖ పరిశోధన గ్రంథం : ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయాలు ప్రయోగాలు
- ❖ యాత్ర రచనలు : 1.సోవియట్ రష్యాలో పదిరోజులూ 2.పాశ్చాత్య దేశం విశేషాలు 50 రోజులు
- ❖ సినిమా పాటలు విశ్లేషణ : పాటలో ఏముంది,నా మాటలో ఏముంది.

## ప్రత్యేకతలు/ వివరణ :

- ➢ 1988లో సి.నా.రె గారి విశ్వంభర రచనకు ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ అవార్డు లభించింది

- పాఠకుల గుండెకు హత్తుకుని విధంగా సరళ శైలి సినారె గారిది
- సి. నారాయణ రెడ్డి గారిది సరళమైన రచన శైలి.ఉదాహరణ ప్రపంచపదులు
- సి.నా.రె. గారి ప్రపంచపదులు కావ్యం లో అంత్యానుప్రాస ఎక్కువగా వాడారు
- నడిపించే చైతన్యం లేనిదే నడవదు ఈ సృష్టి అన్న వాక్యం ఈ కావ్యం లోనిది
- ఊహల్లో గీసుకున్న ఊహకు విలువేముంది అన్న వాక్యం సినారె ప్రపంచ పదులు కావ్యంలోనిది.
- నా పేరు కవి ఇంటిపేరు చైతన్యం, ఊరు సహజీవనం,, తీరు సమభావం అని నారాయణ రెడ్డి ప్రకటించారు
- సి.నారాయణ రెడ్డి తిలక్ లాగా రెండంచుల పదును గల కత్తి
- సి.నా.రె.గారి మంటలు -మానవుడు అన్న కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది
- ప్రతి సంప్రదాయం ఒకనాటి ప్రయోగమే. ప్రతి ప్రయోగం ఒకనాటి సంప్రదాయం కాక తప్పదు అన్న ధీమంతులు సి.నారాయణ. రెడ్డి
- పద్మ దేవుడు, శాంతి స్త్రీల బౌద్ధమతం సినారె గారి నాగార్జున సాగరం కావ్యం లోని ప్రధాన ఇతివృత్తం
- సినారె గారి కర్పూర వసంతరాయలు రెడ్డి రాజులు చరిత్రకు సంబంధించిన ఐదు ఆశ్వాసాలు గల శృంగార గేయ కావ్యం

- మధ్యతరగతి మందహాసం సినారె గారి మానవతా దృక్పథానికి అభ్యుదయ ధోరణికి అద్దం పడుతుంది
- సినారె గారి విశ్వంభర సమకాలిన ఆంధ్ర కవిత్వంలో రచనా ప్రక్రియలో వెలువడిన ఆధునిక మహా కావ్యం
- సినారె గారి విశ్వంభర కావ్యం లో ప్రధాన నాయకుడు మానవుడు
- విశ్వంభర అంటే భూమి, ప్రపంచం అని అర్థాలు వస్తాయి . అంబరము అంటే ఆకాశము అని అర్థం వస్తుంది.సినారె గారి విశ్వంభర సమగ్రమైన వచన కావ్యం



Dr.C.Narayana Reddy

**లక్ష్యాలు :**

1. డాక్టర్ సి నారాయణ రెడ్డి రాసిన రచనలు అనేక భాషల్లోకి అనువదించబడ్డాయి
2. కళాశాల విద్యార్థిగా ఉన్నప్పుడే శోభా పత్రికా సంపాదకుడిగా ఉన్నాడు
3. ఈయన కవిత తొలిసారి జనశక్తి పత్రిక లో అచ్చయింది
4. రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువదించబడింది
5. సింగిరెడ్డి నారాయణరెడ్డి రాసిన అనేక గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రాన్స్, సంస్కృతం, హిందీ, మళయాళం, ఉర్దూ, కన్నడ, భాషల్లోకి అనువదించబడింది.
6. అమెరికా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, రష్యా సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలు సందర్శించారు.
7. 1990 సంవత్సరంలో యుగోస్లవియాలో కవి సమ్మేళనంలో పాల్గొని భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొన్నాడు
8. అనేకమైన పుస్తకాలను రచించి, బిరుదులు సత్కారాల ను పొంది తన రచనా వ్యాసంగం ద్వారా ప్రజానీకానికి తన సందేశాలను అందించి,అనుకున్న లక్ష్యాలను సాధించాడు.

# ముగింపు:

- డాక్టర్ సి.నారాయణరెడ్డి గొప్పకవి చాలా మంది ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన వాడు
- నారాయణరెడ్డి గారికి ఉన్నంత శబ్ద స్ఫూర్తి గొప్పదని చేకూరి రామారావు గారు ప్రశంసించారు
- మానవతా దృక్పథానికి మనోజ్ఞ రూపాన్ని దిద్దుతున్న శిల్పి అని జీవి సుబ్రమణ్యం ప్రస్తుతించారు
- సాహితీ చరిత్ర రచయిత డాక్టర్ జి నాగయ్య గారు సి.నారాయణరెడ్డి గూర్చి ఇలా ప్రశంసించారు “ పద్యమును,గేయమును చక్కగా నడిపించగల దిట్ట అని”
- వచన కవిత పితామహుడు కుందుర్తి ఆంజనేయులు నారాయణరెడ్డి తిలక్ లాగా రెండంచుల పదును గల కత్తి కవిత్వంలో అగ్ని గానూ అమృతాన్ని కూర పెంచగలరని తన అభిప్రాయాన్ని తెలిపినాడు.

- ❖ అధికార భాషా సంఘం అధ్యక్షునిగా 1981 లో పనిచేశారు.
- ❖ **1997లో రాజ్యసభ సభ్యుడిగా ఉండి తన ప్రసంగాలు చర్చలు ప్రస్తావనలు అందరి మన్ననలను పొందినాడు అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.**
- ❖ తెలుగు భాష సాహిత్య,సాంస్కృతిక అభ్యుదయానికి తోడ్పడిన గొప్ప కవి.
- ❖ ఇతను బహుముఖ ప్రజ్ఞాశాలి.

**పురస్కారాలు :**

సి నారాయణ రెడ్డి పిహెచ్డి సిద్ధాంత గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయాలు ప్రయోగాలు ప్రామాణికమైన విమర్శ గ్రంథంగా గుర్తింపు పొందింది.

ఈ కావ్యానికి సి నారాయణ రెడ్డి గారికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. మరియు డాక్టరేట్ బిరుదును పొందినారు.

ఇటువంటి గొప్ప కవి రచనలు చదివే అదృష్టం మనకు కలిగింది ఈ కవిని మర్చిపోవడం అనేది సాధ్యం కాదని చెప్పవచ్చును.




డాక్టర్ సి.నారాయణరెడ్డి గొప్పకవి చాలా మంది ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన వాడు సినిమా పాటలు రచించి, పాఠకుల గుండెల్లో ఎనలేని ముద్ర వేసుకున్నారు

.డాక్టర్. సి నారాయణ రెడ్డి కొన్ని సినిమాలకు దర్శకత్వం వహించారు

ఉర్దూ భాషలో గజల్స్ రాసి, అన్ని భాషల పైన పట్టు సా ధించారు.

డాక్టర్. బోయి బీమన్న "జీవన సాఫల్య " బహుమతిని పొంది 2 లక్షలు నగదు, ప్రశంసా పత్రం 2014 లో పొందినారు.

- .సి. నారాయణ రెడ్డి గొప్ప వ్యక్తిత్వము ఉన్న వ్యక్తి.

- శబ్దం మీద సాధికారతను సాధించి అర్థం స్ఫూర్తితో నిరంతరం అభ్యుదయ, మానవీయ చింతన చేసే మహాకవి సి నారాయణ రెడ్డి అని చెప్పవచ్చును.
- ఇన్ని ఘన విజయాలను సాధించిన మహోన్నత వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమైన విషయం. అయినప్పటికి అయన రాసిన రచనలలో జీవించే ఉన్నారని చెప్పవచ్చును.

**నిర్వహణ : K. రేఖ ( తెలుగు అధ్యాపకురాలు)**

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్ అదిలాబాద్ తెలుగు విభాగం.

### జిజ్ఞాస లో పాల్గొన్న విద్యార్థులు

**M. Ruma Tai BA 2nd year**

**A Sonia BA 1st year**

**M. Mounika BA 1st year**

**Akshita B. Com 1st year**

**Manisha BA 3rd year**

Principal (FAC)
Govt. Degree College Arts & Commerce
ADILABAD-(T.S.)